News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :42 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా రంజాన్ వేడుకలు







రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. నెల రోజుల రంజాన్ ఉపవాసాలు సోమవారం ముగియడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో ముస్లింలు 'రంజాన్' పండగను ఘనంగా చేసుకున్నారు. పలు చోట్ల నాయకులు హాజరై ప్రార్థనలు చేశారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. చార్మినార్, మక్కా మసీదు, మీరాలం ఈద్గాతోపాటు రాష్ట్రంలోని మసీదులు, దర్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో అధ్యాత్మిక వాతావరణం వెల్లవిరిసింది. ఈ సందర్భంగా మసీదుల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## 'రాజీవ్ యువవికాసం' గడువు 14 వరకు పెంపు

### ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు ఏప్రిల్ 14 వరకు పొడిగించినట్లు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ నుంచి గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువతకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో..

## రాష్ట్రానికి వాన్‌గార్డ్

- దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో జీసీసీ
- ఏఐ, డేటా ఎనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు
- ఈ ఏడాది చివరినాటికి ప్రారంభం
- నాలుగేళ్లలో 2,300 ఉద్యోగావకాశాలు



హైదరాబాద్: ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో 'వాన్‌గార్డ్' నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావడం విశేషం. ఈ మేరకు కంపెనీ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐవో, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ–వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొంది. ముఖ్యమంత్రితో పాటు సీఎస్ ఎ.శాంతికుమారి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో

వివరాలు 2లో..



# ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

- ఒక్క ఇంచ్ కూడా హెచ్‌సీయూ భూమి లేదు..
- 400 ఎకరాల భూమిపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కీలక ప్రకటన
- కంచ గచ్చిబౌలిలోని భూమి ప్రభుత్వానిదేనని టీజీఐఐసీ ప్రకటన
- టీజీఐఐసీ ప్రకటనను ఖండించిన హెచ్‌యూసీ
- ఇప్పటి వరకు భూమికి సరిహద్దులు గుర్తించలేదన్న సెంట్రల్ యూనివర్సిటీ

కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసిం ది. ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వాని దేనని క్లారిటీ ఇచ్చింది. ప్రాజెక్టులో హెచ్సీ యూ భూమి లేదని స్పష్టం చేసింది. 'కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి యజమాని తానేనని న్యాయస్థానం ద్వారా ప్రభుత్వం నిరూపిం చుకుంది. ప్రైవేటు సంస్థకు 21 ఏండ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయపోరాటం ద్వారా దక్కించుకుంది. అభివృద్ధికి ఇచ్చిన భూమిలో లేక్స్ లేవు. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా సెంట్రల్ యూనివర్సిటీది కాదని తేలింది. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణా ళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాల కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రాజెక్ట్ను వ్యతిరేకించే కొందరు రాజకీయ నాయకులు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు. 400 ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉంది. అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. 400 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉంది. దీనిలో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది' అని టీజీఐఐసీ పేర్కొంది.

### హెచ్సీయూలో హై అలర్ట్

హెచ్సీయూలో వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో యూనివర్సిటీ మెయిన్గేట్ వద్ద సెక్యూరిటీని పెంచారు.

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

- 2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి నిధి తివారీ
- సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు
- ప్రస్తుతం పీఎంఓలో డిప్యూటీ సెక్రటరీగా విధులు

వివరాలు 2లో..



## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి

- చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి
- పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని వ్యాఖ్య
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ



వివరాలు 2లో..

## హెచ్‌సీఏపై 'విజి'లెన్స్'


- విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి
- సన్‌రైజర్స్‌ను వేధిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- క్రికెట్ సంఘం పాలన వ్యవహారాలపై ఆరా



హైదరాబాద్ క్రికెట్ సం ఘం (హెచ్‌సీఏ)–ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య వివాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో సన్‌రైజర్స్ ఫ్రాంచైజీని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు బెదిరించడం పట్ల సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడి వేధింపులు, సంఘం పాలన వ్యవహారాలు, సన్‌రైజర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమగ్ర నివేదిక సమర్పించాలంటూ సోమవారం

వివరాలు 2లో..

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెంపు




- నేటి నుంచి అమల్లోకి రానున్న పెరిగిన ఛార్జీలు
- కిలోమీటరుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు పెంపు
- ఓఆర్ఆర్‌పై టోల్ వసూలు చేస్తోన్న ఐఆర్బీ ఇన్ఫ్రా

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెరగనున్నాయి. వివిధ వాహనాలకు కిలోమీట రుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు ఛార్జీలు పెరిగాయి. కారు, జీపు, లైట్ మోటార్ వాహనాలకు కిలోమీటరుకు 10 పైసలు పెంచారు. దీంతో ప్రస్తుతం ఉన్న ఛార్జీ రూ. 2. 34 నుంచి రూ. 2. 44కు పెరిగింది. మినీ బస్ మరియు ఎల్‌సీవీలకు 20 పైసలు పెంచారు.

వివరాలు 2లో..

## ఇదేనా సనాతన ధర్మం?... దేవుడు అన్నీ గమనిస్తున్నాడు

- తిరుమల శ్రీవారికి నిద్ర కరవు అంటూ ఓ పత్రికలో కథనం
- సామాన్య భక్తులకు దర్శనాలు తగ్గించి... బ్రేక్ దర్శనాలు పెంచారన్న రోజా
- సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి డబ్బున్న వారికే అవకాశం కల్పిస్తున్నారని విమర్శలు



కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా మరోసారి ధ్వజమెత్తారు. కూట మి ప్రభుత్వంలో మనుషులకే కాదు... చివరికి ఆ దేవదేవుడికి కూడా నిద్ర లేకుండా పోతోందని పేర్కొన్నారు. జగనన్న పాలనలో తిరుమలలో రోజుకు లక్ష మందికి పైగా భక్తులకు దర్శన భాగ్యం ఉండేదని, కానీ ఇప్పుడు స్వామికి నిద్ర లేకుండా చేస్తూ, భక్తుల సంఖ్యను తగ్గిస్తున్నారని విమర్శించారు. దర్శనాల సంఖ్యను 60 వేల వరకు పరిమితం చేస్తూ... రోజుకు 7 వేల నుంచి 10 వేల బ్రేక్ దర్శనాలకు ప్రాధాన్యత

వివరాలు 2లో..

## కంట్రోలర్ జి లక్ష్మయ్య పదవి విరమణ కార్యక్రమం.



సి. కే న్యూస్, సికింద్రాబాద్, ప్రతినిధి : గంజి వాసుదేవ్, టీజీఎస్ ఆర్టిసి రేతి ఫైల్ బస్ స్టేషన్లో నైట్ కంట్రోలర్ జి లక్ష్మయ్య పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాదాపు ముప్పై ఏనిమిది సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకొని విశిష్ట సేవలు అందించిన లక్ష్మయ్యను డిప్యూటీ ఆర్ ఎం ఓ (ఎస్ డి ) శ్రీమతి జి ఎన్ పవిత్ర ప్రశంసించారు. దాదాపు సిటీలో ఉన్న అన్ని డిపోల బస్సులు నైట్ అవుట్ కోసం రతి ఫైల్ బస్ స్టేషన్ దాని పరిసర ప్రాంతాలలో ఆశ్రయం తీసుకునేవని వాటి భద్రతను తనే స్వయంగా తిరిగి చూసుకునేవారని ఇలాంటివారు అరుదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్, ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్ , ఆర్బీఎస్ ఇన్చార్జి హంసమ్మ, ఆర్ బి ఎస్ కంట్రోలర్ సిద్ధి జంగయ్య , కమలాకర్ గౌడ్ ,చారి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలలు.

- వక్ఫ్ బిల్ నిరసనలు.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 31,పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సోమవారం బూర్గంపాడు మండలం సారపాక పెద్ద మస్జిద్ ఎ దావత్ ఈద్గా తాళ్లగుమ్మూరు లో ఈద్- ఉల్- ఫితర్ నమాజ్ ను ముస్లిం మత పెద్దలతో, ముస్లిం సోదరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ నమాజును పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినం అందరిలోను సోదర భావాన్ని పెంపొందించి. కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. అనంతరం సుమారు 700 మంది ఈద్గాలో ప్రశాంతమైన వాతావరణంలో నమాజును పాటించి ఒకరిని ఒకరు కలింగం చేసుకొని ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్ 2024 సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నల్ల రిబ్బన్లను ధరించి నిరసనను వ్యక్తం చేస్తూ వక్ఫ్ ఆస్తులు అంటే వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజంలోని ధార్మిక, సాంస్కృతిక, సామాజిక అవసరాలను తీర్చడానికి వ్యక్తులు లేదా సంస్థలు దానం చేసిన ఆస్తులు. ఇవి మసీదులు, మదర్సాలు, సమాధులు, ఆసుపత్రులు, పాఠశాలలు వంటి సంస్థల నిర్వహణ కు ఉపయోగపడతాయని ఈ ఆస్తులను నిర్వహించడం కోసం వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి అన్న విషయం బిజెపి కేంద్ర ప్రభుత్వం నాయకులు తెలుసుకోవాలని అన్నారు.

## వేములపల్లి ఎస్ఐని సన్మానించిన మండల మైనార్టీ నాయకుడు




వేములపల్లి సీకే న్యూస్ ప్రతినిధి మార్చి 31:
రంజాన్ సందర్భంగ వేములపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ హాజీ మండల సబ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు ను శాలువ కప్పి సన్మానించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పండుగ రంజాన్ అని మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో హాజీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మతసామరస్యానికి వేదిక కొత్తగూడెం నియోజకవర్గం.

- బిన్నమతాలు, కులాల కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుంది.
- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమిష్టిగా అడ్డుకుందాం.
- రాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బీజేపీకి లేదు.
- మోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కుల కు ప్రమాదం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల ల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 31,కొత్తగూడెం అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభిన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందు కు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహేబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ఆణిముత్యం-యువ హీరో రోషన్ని అభినందించిన బుడగం శ్రీనివాస్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 31,భద్రాచలం నివాసి రషీద్ తనయుడు హీరో రోషన్ చలనచిత్ర రంగంలో వడివడిగా అడుగులేస్తూ అనేక చిత్రాల్లో నటించి , తాజాగా హీరో నాని నిర్మించిన "కోర్టు" సినిమాలి ద్వారా హీరోగా అరంగ్రేటం,చేసి అతి చిన్న బడ్జెట్ చిత్రాన్ని హిట్గా మార్చి, అందరి మన్ననలను- అభినందనలు అందుకుంటున్న లిభద్రాచలం కు చెందిన రోషన్ కి హైదరాబాద్ లోని తన ఆఫీసుకి ఆహ్వానించి చిరు సత్కారం మరియు అభినందనలు తెలియజేసిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్..


**భద్రాచలం ప్రముఖుల ప్రోత్సాహం...:**
రోషన్ ఎదుగుదలకి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు భద్రాచలం ప్రముఖుల అండదండలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది ఇందుకు కారణం భద్రాచలం పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్ హలీంఖాన్ వద్ద రోషన్ తండ్రి రషీద్ ఒక సాధారణ అకౌంటెంట్గా పని చేస్తూ తన కుమారుడి టాలెంట్ ని అతి చిన్న వయసులోనే గుర్తించి,భద్రాచలం టౌన్ లోని రాజేష్ తమ్మళ్ల డ్యాన్స్ మాస్టర్ వద్ద 4 సంవత్సరాల వయస్సు నుండే డాన్స్ లో మెలుకవలు నేర్పించారు.. రోషన్ ని ఉన్నత స్టేజ్ లో చూడాలనే ఆశయం తో రషీద్ ఎంతో కష్టపడ్డాడు అందుకోసం అనేక రకాలుగా హలీం ఖాన్ దోహదపడ్డాడు అని స్థానికులు తెలుపుతున్నారు..

**బుడగం శ్రీనివాస్ ప్రత్యేక సత్కారం..:**
భద్రాచలం నివాసి రోషన్ హీరోగా తెరకెక్కిన కోర్టు సినిమా పెద్ద హిట్ సాధించడంతో బుడగం శ్రీనివాస్ హీరో మరియు తన తండ్రిని హైదరాబాదులో ఉన్న తన ఆఫీసుకి ఆహ్వానించి భద్రాచలం వాసులు ఇటువంటి సక్సెస్ సాధించటం గర్వకారణం మరియు అభినందించదగ్గ విషయంగా పరిగణిస్తూ అందుకు ప్రోత్సాహంగా కేక్ కట్ చేసి చిరు సత్కారం చేసి హీరో రోషన్ని మరియు తండ్రి రషీద్ ని బుడగం శ్రీనివాస్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..బుడగం శ్రీనివాస్ గతంలోనే తనకు కళారంగ%శీ% పట్ల ఉన్న మక్కుతో కళాకారులను ప్రోత్సహించాలని తత్వంతో ప్రస్తుతం టీవీ మరియు చలనచిత్ర రంగంలో టాప్ పొజిషన్లో యాంకర్ గా ఉన్న సుమాని మరియు క్యారెక్టర్ ఆర్టిస్టు హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి ని ప్రొడ్యూసర్ గా సంకెళ్లు అనే టీవీ సీరియల్ ద్వారా ఇంట్రడ్యూస్ చేసిన వ్యక్తిగా అందరికీ సుపరిచితుడే..

## ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవము.

- పంచాయతీరాజ్ నందు 41 సంవత్సరాలుగా విధులు.
- వేల్పుల సత్యనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతి రాజ్ సబ్ డివిజన్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చి 31,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పంచాయతీ రాజ్ నందు గత 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఎంతో పేరు ప్రఖ్యాతి తెచ్చుకొని సోమవారం మార్చి 31న పదవి విరమణ పొందిన వేల్పుల సత్యనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా రుద్రంపూర్ ఆర్ సి ఓ క్లబ్ లో ఘనంగా ఉద్యోగ విరమణ వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు శాలువాలతో డి ఈ సత్యనారాయణ వారి సతీమణి అనురాధల ను సన్మానించి పూలమాల లో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వారు చేసిన అభివృద్ధి పనుల కొరకు వివరిస్తూ వారిని అభినందించడం జరిగింది.మృదు స్వభావి, వివాద రహితుడు, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ ప్రస్థానము ప్రారంభించి వివిధ హొదాలలో 41 సంవత్సరములు సేవలందించినారుడిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగ విరమణ చేస్తున్న శ్రీ వేల్పుల సత్యనారాయణ నిత్యం కార్యశీలుడై, కృషీవలుడై, నిత్య సాధకుడై, ఎన్నెన్నో అనుభవాల మేళవింపు తో, ధైర్యం, ఆత్మ స్థైర్యమే బలంగా, విరామమెరుగని సారధై. విజయాలకు మూల సారధివై. వృత్తికి న్యాయం చేస్తూ.
వివేకంతో మంచితనంతో ఆత్మవిశ్వాసమే మీ శ్వాసగా పయనించే ఓ విహారి. సమయానికి సంస్కారం నేర్పిన సాహసివై, ఉత్సాహానికి ఊపిరివై, స్నేహానికి స్ఫూర్తిప్రధాతవై. వృత్తికే వన్నె తెచ్చిన అందరివాడివై ఆత్మబంధువుగా నిలిచారు. వారు జననం .ఖమ్మం జిల్లా కల్లూరు మం? వెన్నెవెల్లి గ్రామం పుణ్య దంపతులైన వేల్పుల వెంకటేశ్వర్లు (లేటు), శ్రీమతి సావిత్రమ్మ (లేటు).ఐదవ కుమారునిగా (08 మార్చ్1964) వేల్పుల సత్యనారాయణ జన్మించారు. అన్నయ్యలు, అక్కల తో వారి ఇంట ఆనందాల హరివిల్లు. బాల్యం ఎంతో అమూల్యమైనది మధురమైనది అటువంటి బాల్య విద్యను వెన్నవెల్లి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు, ఎనిమిది నుండి పదవ తరగతి వరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజి బెల్లంపల్లి లో, డిప్లమా సివిల్ ఇంజనీర్ ఎ.ఎన్.జె.పి. రామంతపుర హైదరాబాదు లో విద్యాభ్యాసం కొనసాగించారు.1984 సం.లో పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు నందు వర్క్ ఇన్స్పెక్టర్ గా జాయిన్ అయ్యి అంచెలంచలుగా ఎదిగి 2025 సం? లో డివిజన్ ఇంజనీయర్ గా పదవీ విరమణ పొందుతున్నారు.
మమతానురాగాల తెరచాపగా ఆప్యాయతలు ఆడంబరంగా పుట్టింట అల్లారు ముద్దుగా పెరిగిన
అనురాధ (ప.గోదావరి జిల్లా, బొర్రంపాలెం గ్రా: వాస్తవ్యులు (లేటు) అనప శ్రీరాంమూర్తి, పార్వతమ్మ (లేటు)
దంపతుల ద్వితీయ కుమార్తె). ఆదర్శభావాల సంపన్నుడు అనుబంధాల కోవీధుడు అయిన
వేల్పుల సత్యనారాయణ తో 1990 లో వివాహం జరిగింది అన్యోన్యమైన వారి సహజీవన యాత్రకుతీపి గుర్తులుగా ముత్యాల లాంటి ఇద్దరు సంతానం ఒక అబ్బాయి, ఒక అమ్మాయి.కుమారుడు వేల్పుల జోషిరామ్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ యు.ఎస్.ఏ.శ్రీమతి డాక్టర్ సాయి సాహితి
కూతురు శ్రీమతి డాక్టర్ చార్మిళ, అల్లుడు సతీష్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ యు.ఎస్.ఏ సత్యనారాయణ విద్యార్థి దశలోనే మంచి సేవా భావం గలవారు. జన్మించిన వెన్నవెల్లి గ్రామంలో రామాలయం అమ్మవారి దేవాలయం గుడి నిర్మాణాలకు డబ్బు వెచ్చించి గొప్ప అభివృద్ధిని చాటు కున్నారు. ఆయన ప్రాథమిక విద్యాను అభ్యసించిన మొట్ట మొదటి వెన్నవెల్లి విద్యాలయానికి చుట్టూ ప్రహారి గోడ నిర్మించడమే కాకుండా మెయిన్ రోడ్ నుండి గుడి వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారు. కరోనా కష్టకాలంలో ఎంతో మంది బాదితులకు రోజు వారి ఆహార పదార్థాలు అందజేసి ఎన్నో కుటుంబాలను ఆదుకున్నారు. అయనది మర్మం తెలియని హృదయం వెన్నెలాంటి వెన్నెవెల్లి మనసున్న మనిషి. అధికారుల, ఉద్యోగుల ఆదరాభిమానాలు పొంది కీర్తిని ఇనుమడింప చేశారు. పంచాయితి రాజ్ డిపార్టుమెంట్ నందు 41 సం? లు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ది: 31 మార్చ్ 2025 న పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



వేములపల్లి సీకే న్యూస్ ప్రతినిధి మార్చి 31:ముస్లిం సమాజం ఎంతో పవిత్రంగ జరుపుకునే రంజాన్ సందర్భంగ సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంత రెడ్డి ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాస్టర్ పగడాల ప్రవీణ్ కుటుంబానికి న్యాయం జరగాలి.

- టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ పాస్టర్ బి జాన్ రాజ్.
- జనరల్ సెక్రెటరీ పాస్టర్ టీ బోయాజ్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,( వెంకటేష్),
మార్చి 31, టేకులపల్లి మండలం బి కాలనీ తండాలో పెంతే కోస్తూ ప్రార్థన మందిరం పాస్టర్ రాజు రామ్ చందర్ చర్చిలో టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ పాస్టర్ బి జాన్ రాజ్. జనరల్ సెక్రెటరీ పాస్టర్ టీ బోయాజ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్ర తెలంగాణలోని క్రైస్తవులు ఐక్యత వర్థిల్లాల అన్నారు. హైదరాబాద్ నుండి బైక్ పై రాజమండ్రి వైపు వెళుతున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణం బాధాకరమని పాస్టర్ మరణం పై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రవీణ్ కుటుంబానికి ఆయన లేని లోటు పూడ్చలేనిదని ప్రగడ సానుభూతి తెలుపుతూ ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేకూరే వరకు న్యాయపోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటీ పాస్టర్స్ రాజు రామ్ చందర్. కోశాధికారి హానోకు. కార్యవర్గ సభ్యులు దేవరాజ్. సభ్యులు పేతురు. స్టీవెన్. ప్రభుదాస్. రాజ్ కుమార్. దేవదాస్. ఆనంద్. సిస్టర్స్ తారాబాయి. సోనీమ్మ తదితరులు పాల్గొన్నారు

# పేరూరు ఈద్గాలో ఘనంగా రంజాన్ వేడుకలు

**ఈదుల్ ఫితర్ నమాజ్ సామూహికంగా చదివిన ముస్లిం సోదరులు**

**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్.** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామంలోని ముస్లింల ఈద్గాలో ఈదుల్ ఫితర్ నమాజ్ ను రంజాన్ వేడుకలు భాగంగా సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. ఈదుల్ ఫితర్ నమాజ్ ని హాఫిజ్ తల్హా ఇబ్నెఅబ్బాస్ చదివించారు. ఆ తరువాత రాంపురం స్కూల్ హెచ్ఎం షేక్ సిరాజుద్దీన్ రంజాన్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రసంగించారు మనిషిలో దైవభీతి, త్యాగం అనేటివి ఉండాలని రమజాన్ అంటే అర్థం తమ పాపాలను కాల్చివేసే మాసమని తెలియజేశారు. ఉపవాసంలో ఉన్న విశ్వాసి దేవునికి దగ్గరగా ఉంటాడని ఏదైతే ఈ 30 రోజులు ఉపవాసం ఉండి దైవానికి దగ్గరగా ఉన్నారో అలాగే మిగతా రోజుల్లో కూడా ఉండాలని ఏ పని చేసినా ఆ దైవం చూస్తున్నాడు, ఇతరులకు సహాయం చేస్తూ జీవితాన్ని గడపాలని ప్రసంగించారు. విశ్వశాంతి వర్ధిల్లాలని పాలస్తీనా జరుగుతున్న మారణ హెూమం



ఆగాలని ప్రపంచ మానవులందరూ సుఖసంతోషాలతో గడపాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు మంచిగా పండాలని ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు మాస్జిద్ ప్రెసిడెంట్ అబ్దుల్ మాలిక్, ధర్మారం మాస్జిద్ ప్రెసిడెంట్ సుల్తాన్, డాక్టర్. మస్తాన్, అబ్బాస్ మరియు ధర్మవరం పేరూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్ర పండుగ రంజాన్.

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.
- పాల్వంచ ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ ముబారక్ తెలిపిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 31,**మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటి చెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీ వద్ద గల ఈద్గాలో ప్రార్ధనలు జరిగాయి.

అనంతరం ఈద్గా ఎదుట కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కులమతలకతీతంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుహను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు. రంజాన్ పండుగ అందరిలో స్నేహభావాన్ని పెంపోందిస్తుందని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ధి కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటా చారి, ఎస్ కె చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, దారా చిరంజీవి, బాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, షఫి, సందు ప్రభాకర్లి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన రాహుల్ ను సన్మానించిన తల్లాడ నాయకులు..



**తల్లాడ మార్చి 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**
తల్లాడకు చెందిన చింతా రాహుల్ చిన్ననాటి నుండి కష్టపడి చదివి గ్రూప్ 1 ఉద్యోగం సాధించాడు. సోమవారం ఆ కొలువు సాధించిన యువకుడు రాహుల్ ను తల్లాడ మండల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మల్టీ జోన్ లో 115వ ర్యాంకు, రాష్ట్రవ్యాప్తంగా 232వ ర్యాంకు రావడంతో ఆయనకు ఆర్డిఓ, డిఎస్పి ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, వేమీరెడ్డి కృష్ణారెడ్డి, ఎర్రి నరసింహారావు, నున్నా శ్రీనివాసరావు, తవిడిశెట్టి యుగంధర్, రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఎండీ బహుదూర్, తదితరులు ఉన్నారు.

## చిన్నారి శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన తల్లాడ ఎస్సై కొండలరావు..



**తల్లాడ మార్చి 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనువడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన్న వేడుక సోమవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎస్సై కొండలరావు, ట్రైన్ ఎస్ఐ వెంకటేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహుదూర్, చలపతి గౌడ్ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు ల రాజశేఖర్ రెడ్డి, దారా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## అన్నారుగూడెం రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

**తల్లాడ మార్చి 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా ఇంట్లో జరిగిన వేడుకలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సేమ్యాలు సేవించి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, సూదా హనుమంతరావు, సుంకర రాజారావు, కోసూరు వెంకటేశ్వర్లు,



గోవిందు సురేష్ తాల్ల ఆగస్టీన్, తదితరులు ఉన్నారు.

## గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి..

**తల్లాడ మార్చి 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన సుస్మితాను నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి శాలువాలతో సన్మానించి సత్కరించారు. సుస్మిత చిన్ననాటి నుంచి మంచిగా కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించింది. ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ 1 పరీక్ష రాసి మరో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ నాయకులు సరికొండ కస్తూరి రాజ్ ఉన్నారు.



## దగ్గుల శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



**తల్లాడ మార్చి 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్,** తల్లాడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి తనయుడు పుల్లారెడ్డి–సౌమ్య దంపతుల కుమారుడు చిరంజీవి శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన వేడుక సోమవారం వారి స్వగృహంలో వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిరంజీవి దగ్గుల శ్రీకర్ రెడ్డి ని అక్షింతలు వేసి దీవించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెమ్ వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు జివిఆర్,దగ్గుల శ్రీనివాసరెడ్డి,దగ్గుల వెంకటరెడ్డి,మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,గోన వేలాద్రి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎంపిపి రాజుగారి రఘును పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.



**సి కె న్యూస్ మార్చ్ 31 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన ధర్మసాగర్ మాజీ ఎంపిపి రాజుగారి రఘు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై అస్పత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , దేవునూర్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అస్పత్రిలో చికిత్స అందించిన రిపోర్ట్స్ ను స్వయంగా పరిశీలించారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదిస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివక్షత లేని వనరుల పంపిణీయే సామాజిక న్యాయం




**కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్**

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**
వివక్షత లేని వనరుల పంపిణీయే సామాజిక న్యాయమని సామాజిక న్యాయం ద్వారా బడుగులకు మేలు జరిగితేనే సమ సమాజ స్థాపన చేయవచ్చునని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ మహనీయులకు 33వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహనీయులకు వందనం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేయాలని అంబేద్కర్ సమ సమాజ నిర్మాణ స్థాపన కోసం పాటుపడిన మహా గొప్ప వ్యక్తి అని అంబేద్కర్ అందరివాడు అని కొందరువాడు కాదని తెలిపారు. లౌకిక సమాజం కోసం భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల పదకొండు నెలల 18 రోజులు నిద్ర హారాలు మాని తన ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా మన భారత దేశ ప్రజల అందరి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి చేస్తున్న జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా 33 వారాలు నడుస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ జ్ఞానమాల కార్యక్రమం ద్వారా మహనీయులను తలుచుకోవడంతోపాటు వారి ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే మనం ఆ మహానుభావులకు గొప్ప నివాళులు అర్పించడం అవుతుందని తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి చేస్తున్న సేవలు స్లాగనీయమని అతను మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి జవహర్ నగర్ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ మోగిలిపాక వెంకటేష్, రామగిరి విజయ శంకర్, గాద రమేష్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడే స్వామి, ఓబీసీ కన్వీనర్ డి .యాదగిరి, శ్రీనివాస్, రమేష్ యాదగిరి, తదితరులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా జర్నలిస్ట్ అజీజ్ కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూర్(ఎం) మార్చ్ 31పవిత్ర రంజాన్ సందర్బంగా జర్నలిస్ట్ షేక్ అజీజ్ కి రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, ప్రేమ, ఐక్యత, మరియు దయా భావాన్ని పెంపొందించాలనే స్ఫూర్తిని అందరికీ కలిగించాలి. త్యాగం, సహనం, మరియు సత్సంకల్పాల ద్వారా సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాం మత సామరస్యాన్ని, సమగ్రతను, మరియు దేశాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా మనమందరం కలిసి నడవాలని ఆశిస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మచ్చ రమేష్ మేడి శ్రీనివాస్ మేడి స్వామి మౌర్య తదితరులు పాల్గొన్నారు

## దగ్గుల శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ...

- తల్లాడలో వైభవంగా జరిగిన శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన వేడుక...



**తల్లాడ మార్చి 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి తనయుడు పుల్లారెడ్డి–సౌమ్య దంపతుల కుమారుడు చిరంజీవి శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన వేడుక సోమవారం వారి స్వగృహంలో వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు హాజరై చిరంజీవి దగ్గుల శ్రీకర్ రెడ్డి ని అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు ..

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెమ్ వీర మోహన్ రెడ్డి, పెనుబల్లి మండలబి ఆర్ ఎస్ ఆర్ అధ్యక్షులు కనగాల వెంకట్రారు, దగ్గులశ్రీనివాస్ రెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దగ్గిదేవర యుధిస్టర్, తల్లాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జివిఆర్, దగ్గుల వెంకటరెడ్డి,మారెళ్ళ దేవేందర్, పార్టీ తల్లాడ టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు..

## ముస్లిం సోదరులకు దయాకర్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు- ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థన



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నేరుగా ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి మరీ వారిని ఆలింగనం చేసుకుని ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫా, షేక్ ఇమామ్ భాయ్, సాధిక్ అలీ లకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈద్గా వద్దకు వెళ్లి అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## ఎం పీ వద్దిరాజుకు టియుడబ్ల్యుజె (ఐజెయు) సన్మానం

- జర్నలిస్టుల రైల్వేపాస్ లపై రాజ్యసభలో గళం విప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు



**సి కె న్యూస్ ప్రతినిధి:**జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పున:రుద్దరణపై ఇటివల రాజ్యసభలో గళం విప్పడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చలు జరిపి 50శాతం రాయితీ ను తిరిగి కొనసాగించేవిధంగా క్రషి చేస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన స్వగ్రహంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ముఖ్య నేతలు కలిసి క్రతజ్ఞతలు తెలిపి మెమోంటోతో సత్కరించారు.కరోనా కు ముందు దేశవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైల్వే ఛార్జీలో యాభైశాతం రాయితీ సౌకర్యం ఉండేది.కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వే పాస్ ల జారీ చేయడాన్ని కూడా నిలిపివేశారు.ఈవిషయంపై టియుడబ్ల్యుజె (ఐజెయు) పలు మార్లు ఎం పి వద్దిరాజు ను కలిసి విన్నవించడం జరిగింది.దీనికి స్పందించిన వద్దిరాజు ఇటివల రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చారు.రాజ్యసభలో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆశ్వీని కుమార్ తో ప్రత్యేకంగా భేటి అయ్యి జర్నలిస్టుల రైల్వే రాయితీ గురించి ప్రత్యేకంగా వివరించి చెప్పారు.రైల్వేలో ప్రయాణించే వారందరికి టిక్కెట్ ధరలో 50శాతం తగ్గించి అందిస్తున్నామని మంత్రి వివరించగా జర్నలిస్టులకు ఆ యాభై శాతంలో మరో 50శాతం రాయితీ కల్పించాలని వద్దిరాజు విపులంగా వివరించగా దానికి కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారు.ఈ రాయితీ సౌకర్యాన్ని పున:రుద్దరించేంత వరకు కేంద్రం పై వత్తిడి తీసుకొస్తానని ఈ సందర్బంగా వద్దిరాజు జర్నలిస్టులకు వివరించారు. రైల్వే సౌకర్యంతో పాటు జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను ముందు ఉంటానని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం తాము కూడా క్రషి చేస్తానని ఈ సందర్బంగా ఆయన హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ,జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు గోపాలరావు,ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,జిల్లా నాయకులు నల్లజాల వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్,నగర కమిటి అధ్యక్షులు మైసాపాపారావు,కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు

- జర్నలిస్టుల రైల్వే పాస్ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తినందుకు ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ
- జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇప్పించి రాయితీ లభించేలాగా కేంద్రంతో సంప్రదింపులు కొనసాగించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కోరిన టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, మార్చి 31 :** గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన యువకులు దరఖాస్తులు ఆహ్వానం.





రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 31,**
రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

సోమవారం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా ఎంపీడీవో అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన గిరిజన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

**రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వేపాస్ లపై స్పందించినందుకు కృతజ్ఞతలు**

**రైల్వేమంత్రిని ఒప్పించి పాస్ లు పునరుద్ధరించేలా కృషి చేస్తానని ఎంపీ హామీ**

**జర్నలిస్టులందరి సమస్యపై వినతి ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ కూ ఎంపీ అభినందనలు**



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం మార్చి 31**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిని పార్లమెంటులో ప్రస్తావించినందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఖమ్మంలోని ఎంపీ స్వగృహంలో సోమవారం ఆయన్ను కలిసి కృతజ్ఞత పూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. రాజ్యసభలో ప్రస్తావించడంతో పాటు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేయటంపై ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల విషయంలో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. తన విజ్ఞప్తి పై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటికే రైల్వే టికెట్లలో ప్రజలందరికీ భారీ రాయితీలు ఉన్నాయని రైల్వే మంత్రి ప్రస్తావించినట్లు చెప్పారు. అయినా ఆ ఉన్న టికెట్లపై జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీని పునరుద్ధరించాల్సిందేనని తాను కోరినట్లు ఎంపీ తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో మిగతా ఎంపీలతో కలసి సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా 25 వేల మందికి పైగా జర్నలిస్టులు, దేశవ్యాప్తంగా లక్షల్లో ఉన్న జర్నలిస్టులు ఈ రైల్వే రాయితీని కోవిడ్ అప్పటి నుంచి కోల్పోతున్నారని తాను రాజ్యసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఇచ్చిన వినతినే ప్రస్తావించానని, రైల్వే పాస్ లను పునరుద్ధరించాల్సిందేనని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీని ఎంపీ అభినందించారు. ఎంపీని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దుబ్బాకుల శ్రీను, కానంగి భిక్షం తదితరులు ఉన్నారు.

## హైదరాబాదులో ఏప్రిల్ 8న జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని టేకులపల్లిలో న్యూడెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ**




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్),మార్చి 31,**
చత్తీస్ ఘడ్ లో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని,నక్సలైట్లపై బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ గ్రూప్లో భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ప్రజాధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ టేకులపల్లి లో సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి హర్జ్యలు ప్రసంగిస్తూ జెల్ జంగిల్ జమీన్ హమారా హాయ్ అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచత పోరాటంపై క్రూర మరణకాండము నిర్వహించాలని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. ఆదివాసీల జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాల విరుద్ధంగా తాము ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తున్నారు.ఆదివాసీల సంపద అయిన అడవి పై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న 83 రకాల ఖనిజ సంపద ను దోచుకోవడం కోసం వారికి అడ్డుస్తున్న ఆదివాసీలను ఆదివాసుల కోసం పోరాడే వారిని ప్రశ్నించే వారిని క్రూర నిర్బంధంతో ఎన్కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని వారన్నారు. ఆదివాసీల హక్కు అయినా ఐదవ షెడ్యూల్లో వారి పర్మిషన్ లేకుండా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని హతమారుస్తున్నాయని వారి సంపదను దోచుకుంటున్నాయని ఆదాని అంబానీ కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం పదివేల సైన్యంతో గ్రామాలపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారని వీటిని వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామికవాదులు పోరాడాలని వారి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, భూక్య. నర్సింగ్, ఎట్టి. నరసింహారావు, గుగుతోతు. రామచందర్, భీక్య, పడిత్య, మంచా, రవి, మనోజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సికే న్యూస్ ప్రతినిధి వేములపల్లి:-** నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఎనిమిది గంటల 30 నిమిషాల ప్రాంతంలో మండల కేంద్రానికి సంబంధించినటువంటి పుట్టల కృష్ణయ్య వయసు 45 తన సొంత పనుల నిమిత్తం బయటికి వెళ్లి మరల తన ఇంటికి చేరుకునే క్రమంలో నార్కెట్ పల్లి-అద్దంకి రహదారి దాటుచుండగా వేగంగా వచ్చినటువంటి కారు ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది మృతునికి ఇద్దరు కుమారులు భార్య కలదు దీనిపై వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ మర్ల ఆంజనేయులు డిమాండ్
- వేగవంతంగా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 31:**దైవదర్శనానికి వెళ్లిన మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మర్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ లో అత్యాచారం కేసుకు సంబంధించి విషయాన్ని పోలీసుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆరు మంది నిందితులో అదుపులో ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. మహిళపై జరిగిన ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నిందితులందరికీ కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. నిందితులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు, మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## జర్నలిస్టు జానీపాషాకు రంజాన్ శుభాకాంక్షలు.:: టి డబ్ల్యూ జె ఎఫ్ బృందం..



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం మార్చి.31.::**
రంజాన్ పర్వ దినోత్సవం పురస్కరించుకొని టీ డబ్ల్యూ డెక్కన్ విజన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జ్ జర్నలిస్టు జానీ పాషా కు టి డబ్ల్యూ జె ఎఫ్ బృందం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపింది.. ముస్లిం సోదరీమణులంతా సుఖసంతోషాలతో భక్తి ప్రవక్తలతో మట్టి ప్రవక్తలతో రంజాన్ పండుగ నిర్వహించుకోవాలని టి డబ్ల్యూ జి ఎఫ్ నేతలు ఆకాంక్షించారు.. పండుగ సందర్భంగా జర్నలిస్టుల నివాసాలకు వెళ్లి ఈద్ ముబారక్ విషెస్ ను తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు దువా సాగర్ ఏజనాటి మాధవ రావు చౌదరి తదితరులు ఉన్నారు..

డాక్టర్ పులిపాటి ఆద్వర్యంలో...
ప్రముఖ విద్యావేత్త మహాత్మా గాంధీ ఫౌండేషన్, ఖమ్మం పౌర సమితి చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జర్నలిస్టు జానీపాషా, కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ తెలిపారు.

ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ యలమందల ప్రభాకర్ జర్నలిస్టు జానిపాషా కు విషెస్ తెలిపారు.


CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# పదేళ్లలో ఇండియా జీడీపీ డబుల్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఈజ25లో భారతదేశ జీడీపీ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ జీడీపీ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఐఎంఎఫ్ డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా జీడీపీ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ జీడీపీ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ జీడీపీ వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక చీ పోస్ట్ ద్వారా పంచుకున్నారు. ఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మునుపటి ఏ ప్రభుత్వం సాధించని విజయం ఇది అని అమిత్ మాలవ్య అన్నారు. మార్చి నెల ప్రారంభంలో, భారతదేశం వివేకవంతమైన విధానాలను ప్రశంసిస్తూ, ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు, దేశం బలమైన ఆర్థిక పనితీరు 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారడానికి కీలకమైన సంస్కరణలను స్వీకరించడంలో సహాయపడుతుందని పేర్కొంది. అధిక-నాణ్యత ఉద్యోగాలను సృష్టించడానికి, దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్మాణాత్మక సంస్కరణలు చాలా కీలకమని ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు పేర్కొంది. దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.

# ఇదేం వంటకం రా నాయినా... అక్కడ కూరల్లో మసాలాకు బదులు మట్టి వేస్తారట






ప్రస్తుత రోజుల్లో మసాలే లేనిదే ముద్ద దిగని వారు లోకంలో చాలా మంది ఉన్నారు. వెల్లుల్లి.. అల్లం... దాల్చిన చెక్క.. మసాలా దినుసులను దట్టంగా కూరకు పట్టిస్తే.. నా సామిరంగా ఆ రుచే వేరు..ఇక ఆ వీధిలోని వారందరూ పిన్ని... అత్త అని వరుసలు కలుపుతూ.. భోజనం వేళకు ఆ ఇంటికి వాలిపోతారు. కాని ఓ దీవిలో నివసించే ప్రజలు మసాలా దినుసులకు బదులు మట్టితో కూరలు చేస్తారట.. ఏమిటి మట్టితో కూరలు అని అనుకుంటున్నా.. ఇది నిజమండి.. అది కాస్త పర్యాటక ప్రదేశం కావడంతో టూరిస్టులు కూడా ఆ వంటకాలను లొట్టలేసుకుకొని లాగించేస్తారట.. కూరల్లో మట్టి విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. . . .

ఇండియన్ వంటకాల్లో మసాలకు ఉన్న స్థానం ప్రత్యేకం. నాన్ వెజ్ వంటలకు ఘాటైన మసాలా వేస్తే వాసన వీధి చివర వరకూ వెళ్లాల్సిందే. ఒక్క నాన్ వెజ్ ఏంటి.. వెజ్ కర్రీస్ లో కూడా మసాలాలు వేస్తే ఆ రుచే వేరు. చాలామంది మసాలు లేకుండా ఏ వంట వండరేమో కదా..వివిధ దేశాల ప్రజలు వారి వారి రుచికితగ్గట్లు మసాలను తమ వంటకాల్లో దట్టిస్తుంటారు. కాని ఓ దీవి ప్రజలు కూరల్లో మసాలాకు బదులు మట్టి వేసి వండుతారట.

ఆ దీవిలో ఆహార కొరత లేదు. ఏవి తినాలన్నా లభిస్తాయి. కానీ అక్కడి ప్రజలు మట్టిని తింటారు. అంటే... భోజనం బదులు మట్టిని తింటారని కాదు... వారు వండే వంటల్లో పోపులు, సుగంధ ద్రవ్యాల బదులు మట్టిని వాడుతారు. అదే వారికి ఎంతో టేస్టీగా ఉంటుంది. నిజానికి అది తినదగ్గ మట్టే. ఎందుకంటే... ఆ దీవిలో ఓ రంగుల పర్వతం ఉంది. చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. పర్వతాన్ని మొత్తం తినవచ్చు. ప్రపంచంలో తినదగ్గ పర్వతం అది ఒక్కటే. అదాని అసలు పేరు హెూర్మజ్ దీవి ఇరాన్ పక్కన పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో... సముద్రంలో ఉంటుంది. ఇరాన్ తీరానికి 8 కిలోమీటర్ల దూరంలో కనిపిస్తుంది.

ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ఈ ఐలాండ్‌లోని పర్వతాలు వివిధ వర్ణాల్లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రెయిన్‌బో ఐలాండ్ అని కూడా అంటారు.. ఇక్కడి ఒక్కో రంగు పర్వతం ఒక్కో రుచిగల మట్టిని కలిగి ఉంటుందట. దీంతో స్థానిక ప్రజలు ఈ పర్వతాల మట్టిని మసాలా దినుసులు కలిపినట్టు కలిపేసి.. వంటల్లో వేస్తారు.. ఇక్కడి మట్టిలో ఐరన్‌తోపాటు 70 రకాల ఖనిజాలున్నాయట. దీంతో ఈ మట్టి మసాలాలు రుచికరంగా ఉండటమే కాదు.. ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని స్థానికులు అంటున్నారు.


ఈ ఐలాండ్‌లోని పర్వతాల్లో ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని, అవే కాలక్రమంలో మట్టిలో కలిసిపోయాయని భౌగోళిక శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, మట్టికి రుచి ఉండటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఇక్కడి ప్రజలు ఆ రుచిని గుర్తించి వంటల్లో ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. ఈ రంగురంగుల పర్వతాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యటకులు వస్తారు. వారు కూడా హర్మూజ్ ఐలాండ్ ప్రత్యేక వంటలను రుచి చూసి ఫిదా అవుతుంటారు. ఆ దీవికి పర్యాటకులు వెళ్తే రకరకాల వంటలు టేస్ట్ చూడవచ్చు. కచ్చితంగా అవి ప్రత్యేక రుచితోనే ఉంటాయి. ఎందుకంటే... ఆ తినదగ్గ పర్వత మట్టి ప్రత్యేకత అది. మనం వంటల్లో సుగంధ ద్రవ్యాల్ని ఎలా చేర్చుతామో... వాళ్లు అలా... రకరకాల రంగుల మట్టిని వంటల్లో వేస్తారు. సువాసన, అదిరిపోయే రుచి వస్తుంది. ఆ రంగుల మట్టిలో కొన్ని రంగులు పుల్లగా ఉంటాయి... కొన్ని తియ్యగా ఉంటాయి. టూరిస్టులు వెళ్లినప్పుడు తాజా చేపల్ని పట్టి... వాటిని వండి... ఆ మట్టిని వేసి... సెర్వ్ చేస్తారు. అది పర్యాటకులకు బాగా నచ్చుతుంది. వాళ్లు తయారుచేసే ఓ రకమైన సాస్‌ని రెండు రోజులు ఎండలో ఉంచుతారు. తర్వాత దానితో సురాగ్ ( భోజనం వండుతారు. అది చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఇరాన్‌తోపాటూ... విదేశీ పర్యాటకులకు అది ఎంతో ఇష్టం.

ఆ పర్వతం విచిత్రంగా కనిపిస్తుంది. ఆ పర్వతంలో తెలుగు, ఎరుపు, గ్రీన్, బ్రౌన్, ఎల్లో, బీజ్, గోల్డ్ ఇలా చాలా రంగులుంటాయి. అది ఓకే గానీ మట్టిని తింటే ఏమీ కాదా అనే డౌట్ మనకు ఉండొచ్చు. భౌగోళికంగా చూస్తే... నిజానికి అది మట్టి కాదు. అవన్నీ రకరకాల ఖనిజాలు. అందులో ఉప్పు కూడా ఉంటుంది. అందువల్లే అవి కలిపిన ఆహారం ఆరోగ్యకరమైనదిగా తేల్చారు. 60 కోట్ల సంవత్సరాల కిందట... ఈ దీవి పూర్తిగా సముద్రంలో ఉండేది. 50వేల సంవత్సరాల కిందట భూకంపాల వల్ల ఇది సముద్రం నుంచి పైకి లేచింది. అక్కడి సముద్ర తీరాలు కూడా కాలుష్యం లేకుండా చూడచక్కగా ఉంటాయి. అక్కడికి వెళ్లిన వాళ్లు తమతో అక్కడి మట్టిని కొనుక్కొని తెచ్చుకోవచ్చు. ఇందుకోసం బాటిళ్లలో మట్టిని అమ్ముతారు. కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయంటారే... అందుకు ఈ దీవే బెస్ట్ ఎగ్జాంపుల్. ఆ రంగుల పర్వతం క్రమక్రమంగా తరిగిపోతోంది. అందువల్ల ఈ దీవి ప్రత్యేకతను కాపాడేందుకు ఇరాన్ పర్యావరణ డిపార్ట్‌మెంట్ ప్రయత్నిస్తోంది. భవిష్యత్ తరాలకు కూడా ఇది ప్రత్యేకతను పంచేలా చర్యలు తీసుకుంటోంది.

# వ్యాయామంతో ప్రయోజనాలు పురుషుల కంటే మహిళలకే ఎక్కువట!

- అమెరికన్ కార్డియాలజీ జర్నల్ లో ఆసక్తికర అధ్యయనం
- వ్యాయామం వల్ల మహిళల్లో మరణ ముప్పు 24 శాతం తగ్గుతోందని వెల్లడి
- పురుషుల్లో అది 15 శాతమేనని వివరణ

ఆడ, మగ అని కాకుండా ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం తప్పనిసరి. దేహం ఆరోగ్యంగా, సాఫీగా తన జీవక్రియలను నిర్వర్తించడానికి, బలంగా తయారవడానికి వ్యాయామం తోడ్పడుతుంది. అయితే, జర్నల్ ఆఫ్ ద అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో ప్రచురితమైన ఓ కథనం ఆసక్తికర అంశాలను వెల్లడించింది. వ్యాయామం వల్ల పురుషుల కంటే మహిళలకే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆ అధ్యయనం చెబుతోంది. ట్రెడ్ మిల్ పై వాకింగ్ చేయడం, స్పోర్ట్స్ లో పాల్గొనడం, రన్నింగ్ చేయడం వంటి ఎక్సర్ సైజులు పురుషులు, స్త్రీలు సమానంగా చేసినా... మహిళలకే అధిక లాభం కలుగుతోందట. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో అకాల మరణం ముప్పు 24 శాతం తగ్గుతుండగా... అంత సమయం పాటు వ్యాయామం చేసిన పురుషుల్లో అకాల మరణం ముప్పు 15 శాతం మాత్రమే తగ్గుతోందని అధ్యయనంలో పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేసే మహిళల్లో గుండెపోటు, పక్షవాతం సమస్యలతో మరణించే ముప్పు 34 శాతం తగ్గుతుండగా, నిత్యం వ్యాయామం చేసే పురుషుల్లో ఇది కేవలం 14 శాతం మాత్రమేనని పరిశోధకులు వివరించారు.



మహిళలు వారానికి 140 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే అకాల మరణాల నుంచి 18 శాతం ముప్పు తప్పించుకుంటుండగా, అదే స్థాయిలో ముప్పు తప్పించుకోవడానికి పురుషులు 300 నిమిషాల పాటు, అంతకంటే ఎక్కువ సమయం పాటు వ్యాయామం చేయాల్సి వస్తుందట. ఎక్సర్ సైజుల్లో రకాలు, వ్యాయామ వేగం, వ్యాయామ సమయం... ఇలా అన్ని విధాలుగా చూసినా మహిళలకే అత్యధిక లాభం కలుగుతున్న నేపథ్యంలో... మహిళలు ఏ కొంచెం తీరిక దొరికినా వాకింగ్ చేయడమో, ఇంట్లోనే ఉండి తోట పని చేసుకోవడమో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ సమయంలోనే మహిళలు ఎక్కువ ప్రయోజనం పొందే వీలుండడంతో మహిళలు వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారు.

# మెగా అల్లుడ్ని ఎవరూ మెప్పించలేకపోతున్నారా?



వైష్ణవి చైతన్య సంప్రదాయ చీరలో అందంగా కనిపిస్తోంది



మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ నుంచి సినిమా రిలీజ్ అయి ఏడాది దాటింది. 'ఆదికేశవ' తర్వాత ఇంత వరకూ కొత్త సినిమా ప్రకటించలేదు. 'ఉప్పెన' తర్వాత వరుస ప్రభావలే వైష్ణవ్ ని ఇలా ఇరకాటంలోకి నెట్టాయి. కొడితే హిట్ కంటెంట్ తో నే రావాలనే కసి పట్టుదలతో ఏ కథని ఒపట్టాన అంగీకరించలేదని తెలుస్తోంది. ఏడాదిన్నర కాలంలో చాలా కథలు విన్నాడు. ఏదీ నచ్చలేదంట. తనకున్న సోర్సెస్ ద్వారా కొంత మంది వచ్చి కథలు చెబితే....నిర్మాతలు, దర్శకులు, నవతరం నిర్మాత లు నేరుగా ఆయన్ని అప్రోచ్ అయి చెప్పిన వారు మరికొంత మంది. కానీ వాటిలో ఒక్క కథ కూడా వైష్ణవ్ కి నచ్చ లేదు. కొంత మంది కొత్త రచయితల్ని కూడా కలిసి మాట్లాడుట. వాళ్ల దగ్గర ఉన్న కథలు కూడా వినిపించగా పెదవి విరిచేసాడుట. అంటే ఈలెక్కన వైష్ణవ్ తదుపరి సినిమా విషయంలో ఎంత కేర్ ఫుల్ గా ఉన్నాడు? అన్నది అర్దం పదుతుంది. ఇది బాగానే ఉంది. కానీ ఈ జాగ్రత్త భారీ గ్యాప్ ని కూడా క్రియేట్ చేస్తుంది. గత మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. దీంతో మార్కెట్ కూడా డౌన్ ఫాల్ అయింది. తాజాగా ఏర్పడుతోన్న గ్యాప్ తో మార్కెట్ పై మరింత ప్రభావాన్ని చూపిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి కొత్త ఏడాదైనా త్వరగా నిర్ణయం తీసుకుంటాడా? లేదా? అన్నది చూడాలి. విరూపాక్ష- తర్వాత సాయి దుర్గ తేజ్ కూడా చాలా సమయం తీసుకుని -సంబరాల ఏటిగట్టు- చిత్రాన్ని ఒకే చేసిన సంగతి తెలిసిందే. -విరూపాక్ష- అతడిని 100 కోట్ల క్లబ్ లో చేర్చిన చిత్రమైన నేపథ్యంలో సాయితేజ్ ఆచితూచి వ్యవరించాడు.



కాలాతీత అందం: దివి వడ్త్యా ఆకుపచ్చ చీరలో మెరిసింది



## జాన్వీ, అనన్యపై కన్నేసిన 60 ఏజ్ హీరో?

షష్టిపూర్తికి ఇంకొన్ని రోజులే మిగిలి ఉంది. 60 వయసు హీరో తన వయసులో సగం కంటే తక్కువ (28 ఏళ్ల) వయసున్న హీరోయిన్ తో నటించాడు. అది సరిపోదు అన్నట్టు జాన్వీ, ఖుషీ, అనన్య లాంటి యంగ్ అమ్మాయిలతోను నటించాలనుకుంటున్నాడట. ఇది విచిత్రమే అయినా కానీ, అందుకు ఏమాత్రం అవకాశం లేనందుకు చాలా బాధపడిపోతున్నాడు పాపం. ఇంతకీ ఎవరా హీరో? అంటే .. ది గ్రేట్ సల్మాన్ భాయ్. అతడు మరికొద్ది రోజుల్లోనే షష్టిపూర్తి చేసుకోవడానికి రెడీగా ఉన్నాడు. అమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు జరుపుకోగా, ఖాన్‌ల త్రయంలో షారూఖ్, సల్మాన్ కూడా 60వ పుట్టినరోజు జరుపుకోవడానికి రెడీ అవుతున్నారు. అయినా ఇంకా టీనేజీ అమ్మాయిలతో ఛాన్స్ వస్తే నటించేందుకు సిద్ధంగా ఉన్నారు. జనం ఏం అనుకుంటారోననే సందేహం కారణంగా వీళ్లు ఎవరూ టీనేజీ హీరోయిన్లతో నటించడం లేదట. ఇప్పుడు ఇదే విషయాన్ని పబ్లిక్ వేదికపై ధృవీకరించాడు సల్మాన్ భాయ్. సికందర్ ప్రచారంలో మాట్లాడుతూ... అనన్య పాండే, జాన్వీ కపూర్‌లతో కలిసి పనిచేయాలనుకుంటున్నా కానీ.. వయస్సు అంతరం కారణంగా ప్రజలు తనను తిడతారని భయపడుతున్నానని భాయ్ అన్నాడు. వయసు అంతరం గురించి మాట్లాడుతూ తనను యంగ్ బ్యూటీస్ కి దూరం చేసారని కూడా ఆవేదన చెందాడు. వారితో కలిసి నటిస్తే అది మంచి అవకాశం అని భావిస్తాను కానీ! అంటూ నసిగాడు. నేను ఎవరితో అయినా కలిసి పని చేస్తూనే ఉంటాను! అని సల్మాన్ అన్నాడు. అదే సంభాషణలో, ఒకప్పుడు తాను ఒక నిర్మాతకు చిన్నా పెద్దా తారాగణంతో కలిసి ఏదైనా చేయాలని సూచించానని, కానీ ప్రస్తుత తరం నటులందరూ ఒకరితో ఒకరు కలిసి పనిచేయడానికి నిరాకరించారని కూడా ఆయన వెల్లడించారు. నేటితరంతో కలిసి నటించేందుకు తాము సిద్ధంగా ఉన్నా కానీ, వారు కలిసి రావడం లేదని, 100-200 రోజులు కలిసి పనిచేస్తే చివరికి, మేము స్నేహితులము అవుతామని కూడా భాయ్ అన్నారు. సల్మాన్ - రష్మిక మందన్న జంటగా మురుగదాస్ తెరకెక్కించిన భారీ యాక్షన్ చిత్రం సికందర్ ఈద్ కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది.